RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ మంగళవారం 30.12. 2025 సంపుటి : 03 సంచిక : 29 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Tuesday 30.12.2025 Volume: 03 Issue 29 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

బెంబేలెత్తిస్తున్న

## పెద్దపులి!



3

సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు

## జాయింట్ చెక్ పవర్

ఉత్తర్వులు జారీచేసిన పంచాయతీరాజ్ డైరెక్టర్




7

మరోసారి ఐపీఎస్‌ల బదిలీలు..

ఫ్యూచర్ సిటీ సీపీగా

## సుధీర్ బాబు



7

# మహమ్మారి మాంజా





- ప్రాణాలు తీస్తున్న పతంగుల దారం
- చైనా మాంజాతో ఎగురుతున్న ప్రాణాలు
- ప్రతీ యేడు సంక్రాంతి వేళ విషాదాలు
- నిషేధించినా ఆగని మాంజా అమ్మకాలు
- నామమాత్రపు తనిఖీలు,నిఘాతో ఫలితం శూన్యం
- ఉక్కుపాదం మోపితేనే ఉసురు నిలిచేది

5

సంక్రాంతి సంబరాన పతంగులతో ప్రాణాలుపోతునే ఉన్నాయి.చైనా మాంజాతో ప్రమాదం అని దాని వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది.అధికారుల నిర్లక్ష్యం,నిఘాలేమితో చైనా మాంజా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి.తక్కువ ధరకే చైనా మాంజా దొరుకుతుండటంతో పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు.ఈ చైనా మాంజా ప్రతీ యేడు చాలామంది ప్రాణాలు తీస్తోంది.

# మున్సిపల్ ఎన్నికలకు ముందడుగు

నెల రోజుల్లో ఎన్నికలు?

హైదరాబాద్ మినహా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు జరిపేందుకు సన్నద్ధం

నేటి నుంచే వార్డుల విభజన

10న తుది ఓటరు జాబితా వెల్లడి

షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ




10



అసెంబ్లీకి

## పెద్దసార్

ఉన్నది మాత్రం ఐదు నిమిషాలే

కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్

7

# బీజేపీపై అర్నబ్ రివర్స్ గేర్?



## వ్యూహమా? వ్యాపారమా?

2

భారతీయ ఇంగ్లీషు వార్తా మాధ్యమాలలో అర్నబ్ గోస్వామి ఒక ముఖ్యమైన వ్యక్తి. రిపబ్లిక్ టీవీ అధినేతగా, అతను ఎప్పుడూ బిగ్గరగా అరుస్తూ,ఎదుటి వారిని దబాయిస్తూ చర్చలు జరుపుతా డు. దూకుడుగా ప్రశ్నలు అడగడంతో ప్రసిద్ధి చెందాడు. గతంలో భారతీయ జనతా పార్టీకి ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీకి గట్టిగా మద్దతిచ్చిన వాడిగా పేరుగాంచిన అర్నబ్ గోస్వామి, ఇటీవల తన స్వరాన్ని మార్చి రివర్స్ గేర్‌లో వెళుతున్నాడు.

జనోదయ



# బీజేపీపై అర్నబ్ రివర్స్ గేర్?



## వ్యూహమా? వ్యాపారమా?

భారతీయ ఇంగ్లీషు వార్తా మాధ్యమాలలో అర్నబ్ గోస్వామి ఒక ముఖ్యమైన వ్యక్తి. రిపబ్లిక్ టీవీ అధినేతగా, అతను ఎప్పుడూ బిగ్గరగా అరుస్తూ,ఎదుటి వారిని దబాయిస్తూ చర్చలు జరుపుతాడు. దూకుడుగా ప్రశ్నలు అడగడంతో ప్రసిద్ధి చెందాడు. గతంలో భారతీయ జనతా పార్టీకి ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీకి గట్టిగా మద్దతిచ్చిన వాడిగా పేరుగాంచిన అర్నబ్ గోస్వామి , ఇటీవల తన స్వరాన్ని మార్చి రివర్స్ గేర్‌లో బీజేపీ మంత్రులను, బీజేపీకి తన మద్దతు ద్వారా కేంద్ర లో బీజేపీ అధికారంలో కొనసాగటానికి కారణం అయిన టీడీపీ నేతలను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

**భారతీయ** ఇంగ్లీషు వార్తా మాధ్యమాల్లో అర్నబ్ గోస్వామి ఒక ముఖ్యమైన వ్యక్తి. రిపబ్లిక్ టీవీ అధినేతగా, అతను ఎప్పుడూ బిగ్గరగా అరుస్తూ,ఎదుటి వారిని దబాయిస్తూ చర్చలు జరుపుతాడు. దూకుడుగా ప్రశ్నలు అడగడంతో ప్రసిద్ధి చెందాడు. గతంలో భారతీయ జనతా పార్టీకి ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీకి గట్టిగా మద్దతిచ్చిన వాడిగా పేరుగాంచిన అర్నబ్ గోస్వామి , ఇటీవల తన స్వరాన్ని మార్చి రివర్స్ గేర్‌లో బీజేపీ మంత్రులను, బీజేపీకి తన మద్దతు ద్వారా కేంద్ర లో బీజేపీ అధికారంలో కొనసాగటానికి కారణం అయిన టీడీపీ నేతలను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా "ఇండిగో విమానయాన సంస్థ సమస్య" తర్వాత, అతను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని పెద్ద ఎత్తున విమర్శించాడు. ముఖ్యంగా ఇటీవల ఢిల్లీలో గాలి కాలుష్యం, అరావళి కొండల ధ్వంసం, భారతీయ జనతా పార్టీ నాయకుల ఖరీదైన పెళ్లిళ్లు, మధ్యప్రదేశ్‌లో ఆరోగ్య ఊబిలు వంటి విషయాలపై అతని 'ములుకులు లాంటి పలుకులు' ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. గతంలో బీజేపీ ఏమి చేసినా గుడ్డిగా ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడిన అర్నబ్ గోస్వామి , ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రతిపక్షాలను మించి ప్రశ్నిస్తున్నాడు. ఇది అతనిలో నిజమైన మార్పా లేక వ్యాపార ఎత్తుగడా? సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలు ఈ మార్పు వెనుక ఉన్న కారణాలను వివరించడానికి సహాయపడతాయి.

**ఇండిగో సమస్యతో మొదలైన మార్పు**

2025 డిసెంబర్‌లో ఇండిగో విమాన సంస్థ పెద్ద సమస్యలు ఎదుర్కొంది. విమానాలు గంటల కొద్దీ ఆలస్యం కావటం, అకస్మాత్తుగా రద్దు చేయటం, ప్రయాణికులకు ఇబ్బంది, అసౌకర్యం, అసంతృప్తి పెరిగాయి. దీనిపై అర్నబ్ గోస్వామి "శివాలు ఎత్తాడు" తన కార్యక్రమంలో విమానయాన మంత్రిని, విమానయాన నియంత్రణ సంస్థను తీవ్రంగా విమర్శించాడు. "ఇండిగోకి వ్యతిరేకంగా నియమాలు మారుస్తున్నారు" అని అతను ఆరోపించాడు. ఇది తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని విమానయాన మంత్రిత్వ శాఖపై నేరుగా దాడి చేశాడు. తర్వాత తెలుగుదేశం పార్టీ అవమాన భారంతో రిపబ్లిక్ టీవీని బహిష్కరించింది. ఇది అర్నవ్‌కు భారతీయ జనతా పార్టీతో ఉన్న సంబంధాలపై ప్రభావం చూపింది. ఒక సామాజిక మాధ్యమ సందేశంలో, "అర్నవ్ ప్రభుత్వ వ్యతిరేక మలుపు పూర్తిగా వ్యాపార లావాదేవీలపై ఆధారపడి ఉంది. ఇండిగో నివేదికలపై తెలుగుదేశం పార్టీ రిపబ్లిక్ టీవీని బహిష్కరించింది. ఇండిగో సమస్యపై తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని విమానయాన మంత్రిత్వ శాఖను తీవ్రంగా విమర్శించడం ద్వారా, అతను భారతీయ జనతా పార్టీనీ, తన మిత్రపక్షాన్ని నియంత్రించమని, తన అధికార లాభాలను తిరిగి పొందమని ఒత్తిడి చేశాడు" అని చెప్పారు. ఇది అర్నవ్ మార్పు వ్యాపార లావాదేవీలతో ముడిపడి ఉంది.సామాజిక మాధ్యమాలలో వస్తున్న కథలు ఈ మార్పును మరింత ఆసక్తికరంగా చేస్తున్నాయి. ఒక సందేశంలో, "అర్నబ్ గోస్వామి ఇటీవలి 'మార్పు' పై మా ఊహ... ఇది నిజమైన భావజాల మార్పు కాదు. ఇది పూర్తిగా వ్యాపార వ్యూహం తిరిగి పొందిన స్వాతంత్ర్యం ప్రజల మనస్తత్వాన్ని చదవడం" అని వివరించారు. అర్నబ్ గోస్వామి రిపబ్లిక్ టీవీలో 82-90 శాతం భాగస్వామ్యం వాటా కలిగి ఉన్నాడు. అందుకే స్వతంత్రంగా తాను నిర్ణయాలు తీసుకోగలడు. గతంలో భారతీయ జనతా పార్టీతో సంబంధం ఉన్న పెట్టుబడిదారు రాజీవ్ చంద్రశేఖర్ భాగ స్వామ్య వాటాలు కూడా తిరిగి కొనుగోలు చేశాడు. ఇప్పుడు రిపబ్లిక్ టీవీని చూసే వారి సంఖ్యలు పడిపోతున్నాయి

## సందర్భం

(టీ.ఆర్.పీ. రేటిం గ్ పడిపోతున్నాయి), ప్రజల ఆగ్రహం (కాలుష్యం, విమాన సమస్యలు) చదివి, "ప్రజలు ఎదురు అధి కారం" అనే భావనతో టీ.ఆర్.పీ. సంఖ్యలు పెంచుకుంటున్నాడు. మరొక కథ ఏమిటంటే ... భారతీయ జనతా పార్టీ ' రిపబ్లిక్ వంటి ఛానెళ్లను తక్కువ ప్రాధాన్యత ఇచ్చి, ఇతర ఛానెళ్లకు (ఉదాహరణకు, ఆజ్ తక్) మద్దతు ఇస్తోంది". భారతీయ జనతా పార్టీ ఇతర ఛానెళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం, అందుకే అర్నవ్ గోస్వామికి బీజేపీపై కోపం వచ్చింది. అందుకే బీజేపీపై ఒత్తిడి పద్ధతులు (ప్రెషర్ పాలిటిక్స్ ) టెక్నిక్ వాడుతున్నాడు.

ఆరావళి కొండల సమస్య మరొక ముఖ్యమైన విషయం. అర్నవ్ అదానీ సమూహాన్ని పరోక్షంగా విమర్శించాడు. గతంలో అదానీని రక్షించిన అతను, ఇప్పుడు రూటు మార్చాడు. దీనికి కారణం"అడానీ-ఎన్‌డీటీవీ అతన్ని వ్యాపారపరంగా బాధపెడుతోంది... కాబట్టి అర్నవ్ ఆరావళి కొండలపై ప్రభుత్వాన్ని దాడి చేస్తున్నట్లు కనిపిస్తున్నప్పుడు, అతను నిజానికి అదానీ పై దాడి చేస్తున్నాడు". అదానీ ఎన్‌డీటీవీని కొనుగోలు చేశాడు, ఇది రిపబ్లిక్‌కు పోటీగా తయారైంది. ఎన్‌డీటీవీ ప్రతిభావంతులైన వారిని ఆకర్షిస్తోంది. అది ప్రకటనల ప్యాకేజీలతో మార్కెట్‌ను తగ్గిస్తోంది. ఇది అర్నవ్ బీజేపీపై రూటు మార్పుకు ఒక కారణం. మరొక సందేశంలో, "అర్నబ్ గోస్వామి భారతీయ జనతా పార్టీపై తీవ్రంగా వెళ్తున్నాడు ఎందుకంటే భారతీయ జనతా పార్టీ అతన్ని ఎన్‌డీటీవీ కోసం వదిలేసింది". భారతీయ జనతా పార్టీ ఎన్‌డీటీవీకి మద్దతు ఇస్తోంది, అందుకే అర్నవ్ ప్రతీకారంతో ప్రతిస్పందిస్తున్నాడు.వీటిని అన్నింటినీ కలిపి చూస్తే...అర్నవ్ మార్పు నిజమైన భావజాల మార్పు కాదు. విమర్శలు (బీజేపీ హిందుత్వ, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం) పై కాదు, మామూలు విషయాలు (పర్యావరణం, విమానయానం) పై మాత్రమే. "ఎంచుకున్నవి. పూర్తి మలుపు కాదు. అతను కేవలం మామూలు విషయాలపై దాడి చేస్తున్నాడు. అంతే కానీ మోదీ/ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్యమైన హిందుత్వ విధాన పరమైన విషయాలపై ప్రత్యక్ష దాడులు చేయడం మానేస్తున్నాడు". ఇది వ్యాపార ఆలోచనతో ముడిపడి ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం " "ప్రపంచ స్థాయి రిపబ్లిక్ టీవీ స్టూడియోని" డిల్లీలో బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకుని నిర్మించాడు. ఇప్పుడు మోదీ సహకారం లేకపోవటంతో వాణిజ్య పరంగా టీ.ఆర్.పీ. రేటింగ్ తగ్గింది. ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది."రిపబ్లిక్ సామ్రాజ్యం కుప్పకూలుతోంది.. రుణాలు, వడ్డీలు ఆకాశానికి ఎగురుతున్నాయి... ఆదాయాలు పెరుగుతున్నాయి కానీ... లాభాలు పెరగటం లేదు. అవి స్థిరంగా ఉన్నాయి". రుణాలు పెరుగుతున్నాయి, లాభాలు పరిమితంగానే ఉన్నాయి. ఈ ద్వేషం పుట్టించే విధానం పాతది,టీవీ రంగంలో పోటీదారులు సంఖ్య పెరిగింది. గతంలో అర్నబ్ గోస్వామి తన వాక్చాతుర్యంతో యుపిఏ ప్రభుత్వాన్ని దెబ్బతీశాడు, సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసులో రియా చక్రవర్తిని అపవాదు చేశాడు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీపైకి గేర్ మార్చాడు. ఒక సందేశంలో, "అతని హృదయం నిజంగా మారిపోతే, ముందుగా తన ఛానెల్‌లో రియా చక్రవర్తికి క్షమాపణ చెప్పాలి". అతను క్షమాపణ చెప్పాలి. కానీ ఇది సాధ్యం కాదు. మరొక కథ.."అర్నవ్ గోస్వామికి .. పుతిన్‌ను ఇంటర్వ్యూ చేసే అవకాశం బీజేపీ ఇవ్వలేదు. పైగా దూరదర్శన్‌కు లభించింది. ఇది వారి మధ్య నిజమైన విభేదాన్ని సృష్టించాయి. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ నాయకులు అతని వేదికపై కనిపించడానికి కూడా సంకోచిస్తున్నారు". పుతిన్ ఇంటర్వ్యూ, ఇండిగో సమస్యలు విభేదాన్ని సృష్టించాయి.

> **అర్నబ్ గోస్వామి స్వర మార్పు కథలు వ్యాపార వ్యూహం, పోటీ, ప్రజల మనస్తత్వంతో ముడిపడి ఉన్నాయి. ఇది నిజమైనది కాదు, తాత్కాలిక అనుసరణ. ఎన్నికలు దగ్గర పడితే మళ్లీ "సమతుల్యం" చూస్తాం. మాధ్యమాల విశ్వసనీయతపై ఇది ప్రశ్నలు లేవనెత్తుతుంది.**

చివరిగా, అర్నబ్ గోస్వామి స్వర మార్పు కథలు వ్యాపార వ్యూహం, పోటీ, ప్రజల మనస్తత్వంతో ముడిపడి ఉన్నాయి. ఇది నిజమైనది కాదు, తాత్కాలిక అనుసరణ. ఎన్నికలు దగ్గర పడితే మళ్లీ "సమతుల్యం" చూస్తాం. మాధ్యమాల విశ్వసనీయతపై ఇది ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఈ వార్తలు చూసే వారు ఇకపై ఏమి జరుగుతుందో జాగ్రత్తగా వేచి చూడాలి.

# బెంబేలెత్తిస్తున్న పెద్దపులి!

## బెల్లంపల్లి పరిసర గ్రామాల్లో భయం భయం

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 29:**

బెల్లంపల్లి పట్టణ శివారు అటవీ ప్రాంతాలలో పెద్దపులి సంచారం ప్రజలను బెంబేలెత్తిస్తుంది. ఈనెల 19న బుగ్గ శివాలయం పరిసరాల్లో పెద్ద పులి స్థానికులకు కనిపించింది. సరిగ్గా 10 రోజుల నుండి పెద్ద పులి భయం క్షణక్షణం వెంటాడుతోంది. గత ఏడాది సరిగ్గా ఇదే రోజుల్లో బుగ్గ, కన్నాల అటవీ ప్రాంతాల్లో పెద్దపులి ఆవాసం ఏర్పరచుకొని 12 రోజుల పాటు అటవీ అధికారులను, ప్రభావిత గ్రామాల ప్రజలను కంటిమీద కుసుకు లేకుండా చేసింది. బి1 గా అప్పట్లో అధికారులు గుర్తించిన ఈ ఆడ పులి మాదారం అడవుల గుండా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోకి ప్రవేశించి అక్కడి నుండి బెల్లంపల్లి చర్లపల్లి మీదుగా భీమారం (చెన్నూర్) అడవుల్లోకి వెళ్లిపోయినట్లు గుర్తించారు. తాజాగా 6 నెలల నుండి కాసిపేట మండలంలోని ముత్యం పల్లి, బుగ్గ అటవీ ప్రాంతాల్లో తిర్యాని టైగర్ సంచారం ఉంది. ఈ ప్రాంతాల్లో పెద్దపులి పశువులపై అనేకసార్లు దాడులకు తెగించింది. ఆదివారం బుగ్గ దేవాలయానికి సమీపంలో గల కొండపోచమ్మ వద్ద స్థానిక యువకులకు కనిపించింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం మండలంలోని చర్లపల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలను అటవీ అధికారులు పసిగట్టారు. ఇదే రోజు సాయంత్రం బుగ్గ అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉండే కన్నాల గ్రామ శివారులోని పంట పొలాల్లో మట్టి కూలీలకు నోటిలో ఏదో జంతువుని పెట్టుకొని పెద్దపులి కంట పడింది. దీంతో కూలీలు బెల్లంపల్లి అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అటవీ అధికారులు, సిబ్బం దితో పెద్దపులి కనిపించిన కన్నాల పరిసర ప్రాంతానికి చేరుకొని ఆచూకీ కోసం గాలిస్తున్నారు.



చర్లపల్లి శివారులో పెద్దపులి జాడ కోసం గాలిస్తున్న అటవీ సిబ్బంది





కన్నాల శివారు పొలాల్లో పెద్దపులి పాదముద్రలు

## పులుల సంఖ్యపై స్పష్టత రాలేదు

**(పూర్ణచందర్, బెల్లంపల్లి అటవీ రేంజ్ ఆఫీసర్)**




బెల్లంపల్లి శివారు అటవీ, గ్రామాల పరిసరాల్లో సంచరిస్తున్న పెద్దపులుల సంఖ్యపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. కొద్ది నెలలుగా బుగ్గ అటవీ ప్రాంతం తిర్యాని మొర్రిగూడ వరకు పెద్దపులి సంచారం ఉంది. రాళ్ళపేట బీట్ చంద్రవెల్లి, చర్లపల్లి లో సోమవారం పాదముద్రలు లభించాయి. ఇదే రోజు సా యంత్రం కన్నాల పంట పొలాల్లో పెద్దపులి సంచరించినట్లు గ్రామస్తుల నుండి సమాచా రం వచ్చింది. ఒకటే పులి బెల్లంపల్లి శివారు ప్రాంతాల్లో సంచరిస్తుందా, చర్లపల్లి అటవీ ప్రాంతంలో మరొక పెద్దపులి కదలికలు ఉన్నాయా అనే విషయం స్పష్టత రావాల్సి ఉంది.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనోదయ : మంచిర్యాల**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా లోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారాల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన దండ నాయకుల విజయ లక్ష్మి తన భర్త చనిపోయారని, మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భోగే రాజేశ్వరి తన భర్త మరణించిన దున సంబంధిత కుటుంబ సభ్యుల ధృవపత్రాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్యవేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన భూమి నిషేధిత జాబితాలో ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని పోచంపాడు గ్రామస్తులు తమ గ్రామ శివారులోని హద్దుల సమస్యలు, విచారణ చేసి పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రం లోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మంద ఇసయ్య తనను, తన భార్యను ఇంటి నుండి వెళ్లగొట్టిన తన చిన్న కొడుకు, కోడలు వేధింపుల నుండి కాపాడి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని దొరగారిపల్లె ప్రాంతానికి చెందిన కొడిపే పోశవ్వ తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాయమల్లు తన స్వార్జిత ఆస్తిని తన కుమారులకు పంచి ఇచ్చానని, ప్రస్తుతం తన పోషణ పట్టించుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇల్లు దగ్ధం.. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

**రోడ్డున పడిన నిరుపేద గిరిజన కుటుంబం**

**మానవత్వం చాటిన జర్నలిస్టు బేతమళ్ళ సహాదేవ్**

**జనోదయ,మరిపెడ, డిసెంబర్ 29:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని చీమ్లా తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం భూక్య మంజుల, ఆమె భర్త భూక్య సాయి వారి ఇద్దరు కుమారులు నివసిస్తున్న సమయంలో గుడిసె రాత్రి అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న బియ్యం,వంట సామగ్రి, దుస్తులు, మంచాలు, దుప్పట్లు, రోజువారీగా కూలీ పనిచేసి పోగు చేసుకున్న రూ. 60 వేలు నగదు, పూర్తిగా కాలిపోయాయి. ఒక్కసారిగా ఆశ్రయం కోల్పోయిన కుటుంబం వీధిన పడటంతో దిక్కుతోచని స్థితిలో రోదిస్తోంది. ఈ విషాదాన్ని న్యూస్ కవరేజ్ కోసం అక్కడికి వెళ్లిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో–కన్వీనర్,సీనియర్ జర్నలిస్ట్ బేతమళ్ళ సహాదేవ్ ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. మానవత్వంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన సహకారంతో ప్రేరణ పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాగ్యా నాయక్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమకు తలదాచుకునే స్థలం గూడు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కనీసం తాత్కాలిక నివాసం,నిత్యావసర వస్తువులు,ఆర్థిక సహకారం అందించాలని కోరారు.రోడ్డున పడిన గిరిజన కుటుంబానికి అండగా నిలిచిన జర్నలిస్ట్ బేతమళ్ళ సహాదేవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాగ్యానాయక్‌ల మానవీయ స్పందనపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజలు,పెద్దలు,యువకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బాధితులు బుక్క సాయి ఫోన్ ఫేనెంబర్ 9392363848కు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.





# స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

**ఏరియా సేవ అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి**

**జనోదయ మందమర్రి డిసెంబర్ 29:**


సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి కోరారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నూతనంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ వంటి వృత్తి శిక్షణ కోర్సుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఇది వరకు వృత్తి శిక్షణ కోర్సులను పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం కార్మికుల పిల్లలకు, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సేవాసమితి ఆధ్వర్యంలో అనేక వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించు కొని కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉండాలన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో సింగరేణి యజమాన్యం, సేవా సమితి ముందుంటుందని స్పష్టం చేశారు. నూతనంగా మరిన్ని ఉపాధి అవకాశాల కోర్సులను ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉంటుందన్నారు. యువతీ యువకులు సేవా కార్యక్రమాలను, శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ని పొంది సమాజంలో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సింగరేణి సేవాసమితి కోఆర్డినేటర్ నెల్సన్, కోర్సుల శిక్షకులు పాల్గొన్నారు.







# మహమ్మారి మాంజా



- ప్రాణాలు తీస్తున్న పతంగుల దారం
- చైనా మాంజాతో ఎగురుతున్న ప్రాణాలు
- ప్రతీ యేడు సంక్రాంతి వేళ విషాదాలు
- నిషేధించినా ఆగని మాంజా అమ్మకాలు
- నామమాత్రపు తనిఖీలు,నిఘాతో ఫలితం శూన్యం
- ఉక్కుపాదం మోపితేనే ఉసురు నిలిచేది

**సంక్రాంతి సంబరాన పతంగులతో ప్రాణాలుపోతునే ఉన్నాయి.చైనా మాంజాతో ప్రమాదం అని దాని వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది.అధికారుల నిర్లక్ష్యం,నిఘాలేమితో చైనా మాంజా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి.తక్కువ ధరకే చైనా మాంజా దొరుకుతుండటంతో పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు.ఈ చైనా మాంజా ప్రతీ యేడు చాలామంది ప్రాణాలు తీస్తోంది.**

**జనోదయ : హైదరాబాద్:**

సంక్రాంతి సంబరాన పతంగులతో ప్రాణాలు పోతూనే ఉన్నాయి.చైనా మాంజాతో ప్రమాదం అని దాని వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. అధికారుల నిర్లక్ష్యం,నిఘాలేమితో చైనా మాంజా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి.తక్కువ ధరకే చైనా మాంజా దొరుకుతుండటంతో పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు.ఈ చైనా మాంజా ప్రతీ యేడు చాలామంది ప్రాణాలు తీస్తోంది. పాదచారులు,వాహనదారులు ఈ మాంజా తగిలి గాయాలపాలవడమే కాక గొంతు తెగి ప్రాణాలు విడుస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో చైనా మాంజా పలువురి గొంతులు కోస్తోంది.ఇప్పటికే చైనా మాంజాతో మృతిచెందగా తాజాగా మరొకరు ఈ చైనా మాంజా మహమ్మారితో ప్రాణాపాయంలో పడటం విషాదకరం.కేవలం మనుషులకే కాదు పక్షులకు కూడా ఈ మాంజాతో ప్రమాదమే. వందలాది పక్షులు ఈ మాంజాతో మృత్యువాత పడుతున్నాయి.సింథటిక్ పదార్థంతోపాటు గాజు పెంకుల వంటి వస్తువులతో ఈ మాంజా తయారీ చేయడంతో మాంజా అత్యంత ప్రమాదకరమైంది. ఇప్పటికైనా అధికారులు,పాలకులు ఈ చైనా మాంజా వినియోగంపై ఉక్కుపాదం మోపాలి.మాంజాని వినియోగిస్తున్న షాపులపై విస్తృత తనిఖీలు నిర్వహించి అమ్మకాలను అరికట్టాలి.ప్రమాదం జరిగినప్పుడే నామమాత్రపు తనిఖీలు నిర్వర్తించి చేతులు దులుపుకుంటే సమస్య ఏటికేడు పెరిగిపోతోందే తప్ప తగ్గడం లేదు.అదేవిధంగా విద్యాసంస్థలతోపాటు కాలనీల్లో ఈ చైనా మాంజా వినియోగంతో ఏర్పడుతున్న ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి.చైనా మాంజా అమ్మినా,కొన్నా కఠినంగా చర్యలు తీసుకుంటే కొంతమేర ఫలితాలు కన్పిస్తాయి.అదేవిధంగా చైనా మాంజా సరఫరాదారులపై పటిష్టమైన నిఘా ఉంచి మూలాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కత్తికన్నా డేంజర్



చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాల్లోనూ ఇటువంటి ఘటనలు తరచుగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సమయంలో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయి.సింథటిక్ నైలాన్ లేదా ప్లాస్టిక్ తాడుతో తయారు చేసే ఈ చైనా మాంజాపై పొడి గాజు ముక్కలు, మెటల్ పౌడర్ లేదా ఇతర పదునైన రసాయనిక పదార్థాలతో పూత పూస్తారు. దీంతో అది కత్తి కంటే కూడా ప్రమాదకరంగా మారి, సులభంగా మనుషుల గొంతులు కోసేస్తోంది. ప్రభుత్వాలు చైనా మాంజాపై నిషేధం విధించినప్పటికీ, అమలు విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా రూ.5,000 జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నప్పటికీ, అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే జైలుకే



**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్**

**జనోదయ, మహబూబాబాద్, డిసెంబర్ 29:**

మహబూబాబాద్ జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకే ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**చైనా మాంజా యమ డేంజర్...**

చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ వివరించారు. ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ నిషేధిత మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



**కాటన్ మాంజాను మాత్రమే ఉపయోగించాలి...**

ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో తయారు చేసిన మాంజాతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## ముఖ్య మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్ 29:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైదరాబాద్‌లో సోమవారం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్వాగతం పలికారు. ఈ మేరకు శీతాకాల సమావేశాలలో పాల్గొనేందుకు అసెంబ్లీకి వచ్చిన సీఎంను ఎమ్మెల్యేతో పాటు మంత్రి కొండా సురేఖ మర్యాపు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# రసవత్తరంగా మహా రాజకీయం



○ కలిస్తేనే నిలుస్తాం
○ తత్వం బోధపడినట్లేనా?



- ఏకమవుతోన్న విచ్ఛిన్న కుటుంబాలు
- కల్సిపోయిన పవార్ కుటుంబం
- ఇటీవలే ఒక్కటయిన థాక్రే సోదరులు
- మున్సిపల్ ఎన్నికల్లో కలిసే పోటీ

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన 'పవార్' కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ , శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి-చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)-ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి.ఈ విషయాన్ని అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు.కాగా, ఇప్పటికే థాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత థాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు.

**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన 'పవార్' కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ , శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి–చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)–ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు. 'పవార్ పరివార్ (కుటుంబం) మళ్లీ కలిసింది' అని ప్రకటించారు. జనవరి 15న జరగబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టాలని సూచించారు.కాగా, ఇప్పటికే థాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత థాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు పవార్ ఫ్యామిలీ కూడా ఒక్కటి కావడంతో మహా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

# అసెంబ్లీలో కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఆసక్తికర సంఘటన జరిగింది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సోమవారం సభకు హాజరయ్యారు. అయితే చైర్‌లో కూర్చుకున్న కేసీఆర్‌ను.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చి కలిశారు. నమస్కారం చేస్తూ తన దగ్గరకు వస్తున్న సీఎం రేవంత్‌ను చూసి కేసీఆర్ లేచి నిలబడ్డారు. ఆ తర్వాత ఇద్దరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. ఉదయం 10.30 నిమిషాలకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. కేసీఆర్ ఆరోగ్యం, యోగక్షేమాల గురించి సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

ఫిరాయింపు ఎమ్మెల్యేలు

# ఏటూకాకుండా పోయారు..


## అసెంబ్లీ సమావేశాల వేళ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు.

# ఆరావళిపై సుప్రీం కీలక ఆదేశాలు

## పాత ఉత్తర్వులపై స్టే





**తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా**

**ఆరావళి పర్వతాల్లో గనుల తవ్వకాలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. స్థానిక భూమి ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకు మించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తం గా నిరసనలకు దారి తీసింది.ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాస నం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.**

**ఢిల్లీ:** ఆరావళి పర్వతాల్లో గనుల తవ్వకాలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. స్థానిక భూమి ఉపరితలం నుం చి 100 మీటర్లు లేదా అంతకుమించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాసనం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ , జె.కె. మహేశ్వరి, ఎ.జి. మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ అంశాలను పరిశీలించడానికి కొత్త నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అంతేకాదు, ఈ అంశంపై సుమోటోగా దాఖలైన కేసుపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి, ఆరావళి రాష్ట్రాలైన రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, హర్యానాకు కోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా వేసింది. ఈ ఏడాది అక్టోబర్ 13న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ ఆరావళి పర్వతాలకు కొత్తగా 100 మీటర్ల నిర్వచనాన్ని సుప్రీంకోర్టు వద్ద ప్రతిపాదించిన విషయం తెలిసిందే. మంత్రిత్వశాఖ అందచేసిన 100 మీటర్ల నిబంధన సిఫార్సును సుప్రీంకోర్టు నవంబర్ 20న ఆమోదించింది. అయితే, సుప్రీం తీర్పుపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. ఆరావళిపై తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని కోరుతూ న్యాయవాది, పర్యావరణ కార్యకర్త జితేంద్ర గాంధీ భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి సోమవారం లేఖ రాశారు. ఎత్తు ప్రాతిపదికన పర్వతాన్ని నిర్ణయించడం వల్ల అనాలోచితంగా అది వాయువ్య భారతదేశం వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణను బలహీనపరుస్తుందని రాష్ట్రపతికి కూడా పంపిన తన లేఖలో జితేంద్ర పేర్కొన్నారు. సుప్రీం తీర్పుతో ఆరావళి పర్వత శ్రేణుల్లో 90 శాతం పర్వతాలు రక్షణను కోల్పోతాయని, మైనింగ్, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు విచ్చలవిడిగా సాగి పర్యావరణ విధ్వంసం జరుగుతుందని, థార్ ఎడారి ఢిల్లీ వరకు విస్తరించి భూగర్భ జలాల రీచార్జ్ నిలిచిపోవడంతోపాటు జీవవైవిధ్యం దెబ్బతింటుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# జనవరి 2వ తేదీకి శాసనమండలి వాయిదా

**హైదరాబాద్:డిసెంబర్ 29:**

తెలంగాణ శాసనమండలి వాయిదా పడింది. వచ్చే ఏడాది జనవరి 2వ తేదీ వరకు వాయిదా పడింది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం 10.30 గంటలకు తొలి రోజు మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అనంతరం సంతాప తీర్మానం ప్రకటించి, మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు మండలి నివాళులర్పించి సంతాపం తెలిపింది.సమావేశాల్లో భాగంగా పలు ఆర్డినెన్స్‌లు, డాక్యుమెంట్లను మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు మండలిలో ప్రవేశపెట్టారు. అనంతరం మండలి సమావేశాలను జనవరి 2వ తేదీకి వాయిదా వేశారు.



# బయటపెడతాం

## హరీష్‌వి దిగజారుడు మాటలు





**ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని అనుకుంటున్నారు**
**హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకు?**
**అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోంది**
**ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతాం**
**మంత్రి ఉత్తమ్ ఫైర్**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు.

**హైదరాబాద్, డిసెంబరు 29 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిపడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తా? అని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ. 21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. హరీశ్‌రావును చూసి గోబెల్స్ కూడా సిగ్గుతో తలదించుకుంటారని ఎద్దేవా చేశారు. పాలమూరు – రంగారెడ్డిలో 90 టీఎంసీలకు ప్రతిపాదించారని గుర్తుచేశారు. 45 టీఎంసీల మైనర్ ఇరిగేషన్, 45 టీఎంసీల గోదావరి డైవర్షన్ అని వాడారని చెప్పుకొచ్చారు. వాళ్లు ఇచ్చిన జీవోనే తాము ప్రస్తావిస్తూ లేఖ రాశామని స్పష్టం చేశారు. తొలుత మైనర్ ఇరిగేషన్‌ను క్లియర్ చేయమని అడిగామని అన్నారు. పేజ్ –1లో ఇన్షియల్‌గా చేయమని అడిగామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో 7 టీఎంసీలకు ఒప్పుకుని వచ్చారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు. తాము మాత్రం పూర్తిచేసి పాలమూరు ప్రాంతానికి నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అసెంబ్లీకి

# పెద్దసార్

### ఉన్నది మాత్రం ఐదు నిమిషాలే
### కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనమయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు కేసీఆర్. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు.అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.

మరోసారి ఐపీఎస్‌ల బదిలీలు..
ఫ్యూచర్ సిటీ సీపీగా

# సుధీర్ బాబు





**హైదరాబాద్:** తెలంగాణలో మరోసారి ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించడంతో నలుగురు సీనియర్ ఐపీఎస్‌లకు స్థానం చలనం తప్పలేదు. వీరి బదిలీకి సంబంధించిన జీవోను సోమవారం సీఎస్ రామకృష్ణ రావు విడుదల చేశారు. ఇప్పటివరకూ రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న జి.సుధీర్ బాబు 'ఫ్యూచర్ సిటీ'కి సీపీగా నియమితులయ్యారు. ఈయన 2001వ బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం సైబరాబాద్ ఎస్పీగా కొనసాగుతున్న అవినాష్ మహంతి మల్కాజిగిరి సీపీగా బదిలీ అయ్యారు. ఈయన 2005 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. 2019 బ్యాచ్ ఐపీఎల్ అయిన ఆక్షాంన్ష యాదవ్.. యాదాద్రి ఎస్పీగా వెళ్లనున్నారు. ప్రస్తుతం యాదాద్రి జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా సేవలందిస్తున్న ఆయన ఇక ఎస్పీ హోదాలో బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ప్రొవిజనింగ్, లాజిస్టిక్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న ఎం.రమేశ్ సైబరాబాద్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఈయన 2005 బ్యాచ్ ఐపీఎస్.

సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు

# జాయింట్ చెక్ పవర్

**ఉత్తర్వులు జారీచేసిన పంచాయతీరాజ్ డైరెక్టర్**

**హైదరాబాద్:** గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ రూరల్ ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ డాక్టర్ జి శ్రీజన ఉత్తర్వులను జారీ చేశారు. 2019 జూన్ 17న అప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది. ఆ బాధ్యతలను కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జనవరి 31, 2023న గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేకాధికారికి చెక్ పవర్ ఇచ్చింది. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిధులు రెండేళ్లుగా నిలిచి పోయాయి. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా పడకేయగా, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకాధి కారులు నిధులు లేక ఇబ్బందులు పడ్డారు. ప్రజా సమస్యలను పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీలకు ఈనెల 17న ఎన్నికలు నిర్వహించారు. దాదాపు రెండేళ్ల తర్వాత సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈనెల 22న గ్రామ పాలన చేపట్టా రు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేకాధికారి జాయింట్ చెక్ పవర్‌ను రద్దు చేస్తూ తిరిగి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజారెడ్డి, నరసింహారావు**

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 29:** రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళనలు, పోరాటాలను ఉధృతం చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావులు స్పష్టం చేశారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బ్రాంచ్ నాలుగో మహాసభకు వారూ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని వారు మండి పడ్డారు. సింగరేణి కార్మికులు సొంతింటి కల సాకారం కార్మిక సంఘాల పుణ్యమా అని కలగానే మిగిలిపోయిందని వారు విమర్శించారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు అలవెన్స్‌లపై ఆదాయం పన్నును సింగరేణి యజమాన్యమే భరించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సింగరేణిలో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందే గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులను ఓట్లు అడగాలని వారు హితవు పలికారు. సింగరేణి కార్మికులకు సమస్యలపై, హక్కులపై అవగాహన కల్పిస్తూ పోరాటాలకు సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. దీనిలో భాగంగా జనవరి 17, 18 తేదీలలో పట్టణంలో నిర్వహించనున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్, చీఫ్ ఆర్గనైజర్ రామగిరి రామ స్వామి కోశాధికారి పసునూటి శ్రీ కాంత్, అన్ని గనుల పిట్ పిట్ సెక్రటరీలు, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.




**సిఐటియు బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక...**

పట్టణంలో నిర్వహించిన నాలుగో మహాసభలో బ్రాంచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచ్ గౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ ఐలయ్య, అధ్యక్షులుగా సాంబారు వెంకట స్వామి, కార్యదర్శిగా అల్లి. రాజేందర్, ట్రెజరర్‌గా పసునూటి శ్రీకాంత్, చీఫ్ ఆర్గనైజర్ రామగిరి రామస్వామి, ఉపాధ్యక్షులుగా జడల ప్రవీణ్, నామని సురేష్ , ఎ శ్రీనివాస్, డి శ్రీనివాస్, సత్య నారాయణ, సహాయ కార్యదర్శులుగా జే వెంకటేష్, డి సురేష్, సహాయ ఆర్గనైజర్స్‌గా చైతన్య రెడ్డి, నాగరాజు, సయ్యద్ అమీర్ అలీ, డి హరీష్, లింగాల రమేష్, కుమార స్వామి, రాహుల్,సోషల్ మీడియా బాధ్యులుగా బి భరత్, కె శ్రీనివాస్, కాసిపేట 1, 2 గనుల ఇంచార్జ్ గా డి గోపాల కృష్ణ, కమిటీ సభ్యులుగా అరిఫ్, ఆర్ శ్రీనివాస్, తిరుపతి, ఎన్ శ్రీధర్ , సురేష్, సంకె వెంకటేష్, ఆదర్శ్ , రాజ్ కుమార్, మహేందర్, సతీష్ సూపర్ వైజింగ్ సిబ్బంది శ్రావణ్, తిరుపతి, హరీష్, శ్రీనివాస్, నవీన్, మహేష్ ఆఫీస్ నిర్వహణ. ప్రవీణ్, ప్రశాంత్ లు ఎన్నికయ్యారు.



వెంకటస్వామి. బ్రాంచ్ అధ్యక్షులు



రాజేందర్, బ్రాంచ్ కార్యదర్శి

# సింగరేణిలో మారుపేర్ల బాధితుల సమస్యలు పరిష్కరించాలి

**అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్**



**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్ 29:** గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా మారుపేర్ల బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం వారికి సత్వరమే న్యాయం చేయాలని సోమవారం అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ప్రస్తావించారు. సింగరేణి వ్యాప్తంగా వందల మంది కార్మికుల పిల్లలు మారు పేర్లు, విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే సంస్థలో ఉద్యోగం రాక ఆర్థికంగా వారి కు టుంబాలు చితికి పోతున్నాయన్నారు. ఈ విషయంలో మొదటి నుంచి ప్రభుత్వం దృష్టికి వెళ్లినప్పటికీ సమస్యను పరిష్క రించే దిశగా ప్రయత్నాలు కొనసాగుతు న్నాయని అన్నారు. అయితే వీలైనంత త్వరగా వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సత్వర న్యాయం జరిపేందుకు తనవంతుగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

# నూతన జిల్లా వైద్యాధికారిగా సుజాత ప్రమాణం



**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 29**

జగిత్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా ఆకుల శ్రీనివాస్ ఈనెల 17న బాధ్యతలు స్వీకరించారు. అయితే, బాధ్యతలు చేపట్టిన పది రోజుల్లోనే, ఈనెల 27న ఆయన గుండెపోటుతో మృతి చెందారు. దీంతో, జిల్లా నూతన వైద్యాధికారిగా (డి ఎమ్ హెచ్ ఓ) సుజాతను నియమిస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సుజాత సోమవారం బాధ్యతలు చేపట్టారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 ..... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

**జనోదయ,మందమర్రి, డిసెంబర్ 29:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కొని పట్టణంలోని ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం తెల్లవారుజాము నుండి ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు దర్శించేందుకు ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, పాలచెట్టు ఏరియాలోని పంచముఖి హనుమాన్ ఆలయాలలో ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత వారం రోజులుగా వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. అంతే కాకుండా ధనుర్మాసంను పురస్కరించుకొని ఆలయంలో ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంను రంగురంగుల విద్యుద్దీపాలతో వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్తులకు స్వాగతం పలికేలా స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించేందుకు వేలాది మంది భక్తులు వెంకటేశ్వర ఆలయం కు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ, సింగరేణి యాజమాన్యం సహకారంతో అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా భక్తుల రద్దీని తట్టుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. మంగళ వారం తెల్లవారుజాము నుండి ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారి దర్శనం కలిగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.





భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వెంకటేశ్వర దేవాలయం ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి అనంత చారి, పంచముఖ హనుమాన్ ఆలయ పూజారి కృష్ణకాంత చార్యులు భక్తులను కోరారు. ఇది ఇలా ఉండగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ కె శశిధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించనున్నారు.

## జిల్లా వైద్యాధికారికి ఘన నివాళులు



**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 29** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జిల్లా వైద్యాధికారి డా. ఆకుల శ్రీనివాస్ మృతి తీరని లోటని కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, బి రాజా గౌడ్ పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో యువకుడు మృతి

### బాధిత కుటుంబానికి యువకుల ఆర్థిక సాయం



**జనోదయ: గంగాధర డిసెంబర్ 29:** గంగాధర మండల కేంద్రంలోని ఇస్తారిపల్లి (నారాయణపూర్) గ్రామానికి చెందిన చెన్నూరి ప్రశాంత్ (25) ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతని కుటుంబం, ముఖ్యంగా తల్లి తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ నేపథ్యంలో గ్రామ యువకుడు పత్రి లక్ష్మణ్ ముందుండి గ్రామ యువకుల సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం క్రింద రూ.10, 700/- అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

# జగిత్యాల సబ్‌జైలులో రిమాండ్ ఖైదీ మృతి

**జనోదయ,జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా సైబర్ క్రైమ్ కేసులో రిమాండ్ ఖైదీగా జగిత్యాల సబ్‌జైలులో ఉన్న నిర్మల్ జిల్లాకు చెందిన కొత్వల్ కృష్ణ (43) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన జిల్లాలో కలకలం రేపింది. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఖైదీకి అకస్మాత్తుగా గుండెల్లో తీవ్ర నొప్పి వచ్చింది. వెంటనే అప్రమత్తమైన జైలు సిబ్బంది అతడిని జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. అయితే, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రాథమికంగా గుండెపోటే మృతికి కారణమని తెలిపారు. పోస్టు మార్టం అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని చెప్పారు.కొత్వల్ కృష్ణ నిర్మల్ జిల్లాకు చెందిన వాడు. సైబర్ క్రైమ్‌కు సంబంధించిన కేసులో అతడిని ఇటీవల కోర్టు రిమాండ్‌కు పంపడంతో జగిత్యాల సబ్‌జైలులో ఉంచారు. జైలులో ఉన్న సమయంలో అతడికి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నట్లు రికార్డుల్లో లేవని జైలు అధికారులు తెలిపారు. అయితే, అకస్మాత్తుగా జరిగిన ఈ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు వెంటనే స్పందించారు. జైలు శాఖ అధికారులు సంఘటనపై విచారణ ప్రారంభించారు. ఖైదీకి జైలులో తగిన వైద్య సేవలు అందాయా? అత్యవసర పరిస్థితిలో తీసుకున్న చర్యలు సకాలంలో జరిగాయా? అనే అంశాలపై విచారణ జరుగుతోంది. నిబంధనల ప్రకారం మేజిస్ట్రేట్ స్థాయి విచారణ కూడా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు ఆసుపత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతికి గల నిజమైన కారణాలను వెలుగులోకి తేవాలని, న్యాయమైన విచారణ జరగాలని వారు కోరారు. వారి ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ ఘటన జైళ్లలో ఖైదీల ఆరోగ్య భద్రతపై మరోసారి చర్చను రేకెత్తించింది. ఖైదీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మధ్య వయస్సు దాటినవారిపై ప్రత్యేక శ్రద్ధ వ



హించాలని పలువురు సూచిస్తున్నారు. జైళ్లలో అత్యవసర వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా జగిత్యాల సబ్‌జైలులో చోటుచేసుకున్న ఈ ఘటన విషాదాన్ని మిగిల్చింది. అధికారుల విచారణలో నిజానిజాలు వెలుగులోకి రావాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సారంగాపూర్‌లో సర్పంచ్ ఫోరమ్ కమిటీ ఏర్పాటు

### అధ్యక్షుడిగా ఆకుల రమేష్, గౌరవ అధ్యక్షుడిగా బాస మహేష్ ఎన్నిక



**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 29**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు కలిసి సర్పంచ్ ఫోరమ్‌ను ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వ హించిన సమావేశంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. మం డల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా ఆకుల రమేష్, గౌరవ అధ్యక్షుడిగా బాస మహేష్, ఉపాధ్యక్షుడిగా చెకుట అరుణ, జనరల్ సెక్రటరీగా భూక్య భారతి, జాయింట్ సెక్రటరీగా కొత్తూరి పుష్పనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడ్డం గంగారాం, కన్వీనర్‌గా చెట్లపల్లి రమ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దామెర రు షేంద్ర, కో-కన్వీనర్‌గా మల్యాల జ్యోతిని ఎన్నుకున్నారు. నూ తనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సర్పంచ్‌లు అభి నందనలు తెలియజేస్తూ, మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు.

## ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ



**జనోదయ గంగాధర డిసెంబర్ 29:** గంగాధర మండలం మధుర నగర్ మరియు గట్టు బూత్కూర్ గ్రామాలలో సోమవారం ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధుర నగర్ గ్రామంలో సర్పంచ్ వేముల భాస్కర్ గారు, గట్టు బూత్కూర్ గ్రామంలో సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్య ప్రదర్శనలో చిన్నారి ప్రతిభ

**జనోదయ, బెల్లంపల్లి**

ప్రభుత్వ సహకారంతో భారత్ ఆర్ట్ అకాడమీ సంస్థ ఈనెల 27న హైదరాబాద్‌లో నిర్వ హించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో తాండూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన బద్దిపల్లి శృతి రమేష్ దంపతుల కుమార్తె బద్ది లతిక ప్రతిభ చూపి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ సాధించింది. కళా రత్న వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన చిన్నారి బద్ది లతిక స్థానిక విద్యా భారతి హై స్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా చిన్నారి లతికను పలువురు అభినందించారు.



# బాలపెల్లిలో వరుస దొంగతనాలు

**ఒకే సంవత్సరంలో ఐదు ఇండ్లల్లో చోరీలు.. దేవాలయాలు కూడా లక్ష్యం**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ బాలపెల్లి గ్రామంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలు స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. గత ఒకే సంవత్సర కాలంలో గ్రామంలో ఏకంగా ఐదు ఇండ్లల్లో దొంగతనాలు చోటుచేసుకోగా, హనుమాన్ ఆలయం, శివాలయం వంటి పవిత్ర దేవాలయాలు కూడా దొంగల లక్ష్యంగా మారాయి. మొన్నటి ఘటనల జ్ఞాపకాలు ఇంకా మసకబారక ముందే నిన్న రాత్రి కూడా దొంగల సంచారం జరిగినట్లు సమాచారం రావడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న గ్రామంగా గుర్తింపు పొందిన బాలపెల్లి, ఇటీవల కాలంలో దొంగల ముఠాలకు అడ్డాగా మారుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో భద్రతా చర్యలు బలహీనంగా ఉండటం, సరైన పోలీస్ పహారా లేకపోవడమే వరుస ఘటనలకు కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**ఐదు ఇండ్లల్లో దొంగతనాలు**

గత ఏడాది కాలంలో బాలపెల్లి గ్రామ పరిధిలో ఐదు వేర్వేరు ఇళ్లల్లో చోరీలు నమోదయ్యాయి. ఎక్కువగా రాత్రి సమయంలో, ఇంటి యజమానులు నిద్రలో ఉన్న వేళ దొంగలు తలుపుల తాళాలు పగులగొట్టి లేదా వెనుక ద్వారాల ద్వారా ఇంట్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడుతున్నారు. నగదు, బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలు అపహరించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధిత కుటుంబాలు తెలిపిన వివరాల ప్రకారం, దొంగలు ముందుగా ఇళ్లను గమనించి, ఎవరూ లేని సమయాన్ని ఎంచుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. పోలీసులకు ఫిర్యాదులు అందినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన ఫలితాలు కనిపించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.

**దేవాలయాల్లో చోరీలు**

ఇళ్లతో పాటు గ్రామంలోని హనుమాన్ ఆలయం, శివాలయంలో కూడా దొంగతనాలు జరగడం తీవ్ర కలకలం రేపింది. దేవాలయాల్లో భక్తులు సమర్పించిన హుండీ డబ్బు, పూజలకు వినియోగించే వెండి వస్తువులు, ఇతర విలువైన సామగ్రిని దొంగలు అపహరించినట్లు సమాచారం. పవిత్ర స్థలాలనే వదలకుండా దొంగలు చోరీలకు పాల్పడడం గ్రామస్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది.దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయాల్లో సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ ఘటనలు చోటుచేసుకున్నాయని, త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**రాత్రి దొంగల సంచారం**

మొన్నటి ఘటనలతో గ్రామస్తులు ఇంకా భయభ్రాంతుల్లో ఉండగానే మరోసారి దొంగలు గ్రామంలో సంచరించినట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని ఇళ్ల సమీపంలో అనుమానాస్పద కదలికలు కనిపించాయని, కుక్కల అరుపులతో గ్రామస్తులు అప్రమత్తమైనట్లు సమాచారం. ఈ ఘటనలో పెద్ద ఎత్తున నష్టం జరగకపోయినా, దొంగలు మళ్లీ గ్రామంలోకి ప్రవేశించారన్న సమాచారం ప్రజల్లో భయాన్ని మరింత పెంచింది.

**పోలీస్ చర్యలపై విమర్శలు**

వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీస్ శాఖ పనితీరుపై గ్రామస్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఘటన తర్వాత కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క నిందితుడినీ పట్టుకోలేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పహారా పెంచాలని, అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది గ్రామ యువకులు స్వచ్ఛందంగా రాత్రి వేళల్లో కాపలా కాయడానికి ముందుకు వస్తుండగా, ఇది తాత్కాలిక పరిష్కారమేనని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. శాశ్వత పరిష్కారం కోసం పోలీస్ శాఖతో పాటు స్థానిక పాలకులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.




బాలపెల్లి గ్రామంలో పెరుగుతున్న దొంగతనాలను అరికట్టాలంటే తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయడం, దేవాలయాలు మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చడం, రాత్రి సమయంలో పోలీస్ పహారా పెంచడం అత్యవసరమని సూచిస్తున్నారు. అలాగే గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.వరుస దొంగతనాల కారణంగా బాలపెల్లి గ్రామ ప్రజలు భయంతో జీవిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నామని, చిన్న శబ్దం వచ్చినా ఉలిక్కిపడుతున్నామని మహిళలు, వృద్ధులు చెబుతున్నారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాలపెల్లి గ్రామం ప్రస్తుతం వరుస దొంగతనాలతో ఉలిక్కి పడుతోంది. ఇళ్లు, దేవాలయాలు అన్న తేడా లేకుండా దొంగలు చెలరేగడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు చేపట్టకపోతే ప్రజల్లో అసురక్షిత భావం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ముందడుగు

**నెల రోజుల్లో ఎన్నికలు?**

**హైదరాబాద్ మినహా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు జరిపేందుకు సన్నద్ధం**

**నేటి నుంచే వార్డుల విభజన**

**10న తుది ఓటరు జాబితా వెల్లడి**

**షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ**

**హైదరాబాద్, డిసెంబరు 29 :** రాష్ట్రంలో మునిసిపాలిటీ ఎన్నికల నిర్వహణకు ముందడుగు పడింది. గత ఏడాది జనవరిలోనే పురపాలక సంఘాల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి ఈ ఎన్నికలు ఎప్పుడు చేపడతారనే విషయమై రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. ఇటీవలే పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) పురపాలికల ఎన్నికలు జరిపేందుకు సిద్ధమవుతోంది. జీహెచ్ఎంసీ మినహా రాష్ట్రంలోని 123 మునిసిపాలిటీల్లో ఓటరు జాబితా సిద్ధం చేయడంతో పాటు, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియను చేపట్టేందుకు ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్‌ను నిర్ణయించారు. దీని ప్రకారం జనవరి 10న పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) 2025 అక్టోబరు 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రూపొందించిన ఓటరు జాబితాను ఆధారంగా చేసుకొని మునిసిపాలిటీల పరిధిలో ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గాల జాబితాలో ఉన్న ఫార్మాట్‌లోనే వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితాలను రూపొందించాల్సి ఉంటుందని చెప్పారు.ఎస్ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాలోని వివరాల ఆధారంగా మునిసిపాలిటీ, కార్పొరేషన్ల వారీగా పోలింగ్ కేంద్రాల పునర్‌వ్యవస్థీకరణ, కొత్తవాటి గుర్తింపు ప్రక్రియను 30న మంగళవారం చేపడతారు. 31న బుధవారం వార్డుల వారీగా, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాను విభజిస్తారు. జనవరి 1 నుంచి మున్సిపల్ వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం, ఓటర్ల పేర్లు, చిరునామాలపై అభ్యంతరాల స్వీకరించడం చేస్తారు. ఐదున మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు.




6న జిల్లా ఎన్నికల అధికారుల(కలెక్టర్ల) ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి, ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలపై అభ్యంతరాలను చర్చిస్తారు. తర్వాత మార్పులు చేర్పులతో సిద్ధం చేసిన తుది ఓటరు జాబితాను జనవరి 10న పోలింగ్ కేంద్రాల వారీగా విడుదల చేస్తారు.




# ‘టాక్సిక్’లో ఎలిజబెత్

యశ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ - అప్స్’ సినిమా ప్రచార కార్యక్రమాలు ఊపందుకుంటున్నాయి. సినిమాలోని పాత్రలు ఒకొక్కటిగా పరిచయం అవుతున్నాయి. గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో హ్యూమా ఖురేషీ ఓ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆమె ఎలిజబెత్ అనే పాత్రలో నటిస్తున్నట్టుగా ప్రకటిస్తూ... ఆదివారం ఆ పాత్ర లుక్‌ని విడుదల చేశాయి సినీ వర్గాలు. ఆ పాత్ర గురించి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సామాజిక మాధ్యమాల్లో పలు విషయాల్ని వెల్లడించారు.‘‘ఎలిజబెత్ పాత్రలో హ్యూమా వేసే ప్రశ్నలు లోతైన ఆలోచనల్ని రేకెత్తించేలా ఉంటాయి. ఒక విభిన్నమైన, బలమైన వ్యక్తిత్వాన్ని తెరపై ఆవిష్కరిస్తుంది. ఇలాంటి పాత్రకు తగ్గ నటిని ఎంపిక చేయడం నాకు ఎంతో కష్టంగా అనిపించింది. ఎప్పుడైతే హ్యూమా నా ఫ్రేమ్‌లోకి అడుగు పెట్టిందో ఆ క్షణంలోనే ఆమె ప్రత్యేకతని గమనించా’’ అన్నారు. ఈ సినిమా కోసం ఎవరూ ఊహించని సాహసాన్ని మనం చేస్తున్నామని, కెప్టెన్‌గా నువ్వు చేస్తున్న ఈ పని ఓ మాయాజాలం అనీ, ఇది నెరవేరేలా చేసిన తిరుగులేని శక్తి యశ్‌కు కృతజ్ఞతలు అంటూ దర్శకురాల్ని ఉద్దేశిస్తూ సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్య చేశారు కథానాయిక హ్యూమా ఖురేషీ. వెంకట్ కె.నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 19న రానుంది.